
# స్వర్ణలత

మధురాంతకం బాలస్వామి



రామయ్యచౌదరి అంటే తనకెంతో గౌరవం. ఆయన మొదట్లో పల్లె ప్రాంతాల్లో ప్రాథమిక పాఠశాలలో పని చేసిన సెకండరీ గ్రేడు పంతులే ఐనా.. కాలక్రమాన ఈ వూరులోని వున్నత పాఠశాలకు బదిలీ ఐనాడు

తిలతండులన్యాయంతో తెల్ల తెల్లగా నల్లనల్లగా ఉండే ఆ మీసాల సొరు ... తలపాగా చుట్టుకొని, అంగవస్త్రం పైన వేసుకొని కిర్రు కిర్రు పాదరక్షలతో ఆయన పాఠశాల ప్రాంగణంలో అడుగు పెట్టేటప్పటికే విద్యార్థిలోకం నిశ్శబ్దంగా ఉండేది. ఆయన్ను చూడ్డంతోటే ఒకింత భయమూ, నమ్రతతోడి గౌరవభావం కలిగేది ప్రతి విద్యార్థి హృదయంలో ..... సోషియల్ స్టడీస్, లెక్కలు లోయరు ఫారాల కతడే నేర్పుతూండేవాడు.

పాఠాల్లో వెనుకంజవేసి, ప్రయివేటు రుసుము చెల్లించైనా ప్రత్యేకంగా చదవడానికి వీలులేని విద్యార్థులకు ఎందరికో ఉచితంగా తన యింటివద్ద చదువు చెప్పేవాడు పంతులు

చౌదరిగారంటే మంచి గౌరవం.. ఆ పట్టణంలోనే అలుముకొంది. తాను స్కూలుఫైనల్‌వరకు చదివింది ఆ పాఠశాలలోనేఐనా, పాతకాలంలో చదువుకొన్న ఆ పంతులు, స్కూలు ఫైనలు విద్యార్థులకైనా పాఠాలు బోధింపగల సమర్థుడని పరీక్షరోజుల్లో ఆ పంతులు గృహంలోనే వుంటూ పాఠాలు చదువుకొనేవాడు.

తెల్లవారుజామున నాలుగు గంటలకే అలారం ఒకటేమోతగా మ్రోగుతున్నా బద్దకంతో తనకు లేవాలనిపించేదిగాదు పంతులుగారు ఎన్నిరోజులో నిద్రలేపి అతడే స్వయాన తన్ను చదివించిన రోజు లనేకం లేకపోలేదు.

పంతులుగారు ఒకవేళ పొలుమారి నిద్రించినా అలారంమోతతో మేల్కాంచి కంఠస్థ పద్యాలు కలకంఠంతో పఠించే స్వర్ణలత కంఠం తనకు మేలుకొలుపులు పాడినట్లై నిద్రాదేవి బాహులతాపంజరం నుండి తప్పించుకొని దులుపుకొనిలేచి ముఖప్రక్షాళనం కావించి చదువుతో పడేవాడు తను.

చౌదరికి విద్యార్థులందరూ ఒకెత్తు తనంటే ఒకెత్తు. భావిజీవితంలో మంచి అభివృద్ధి సంతరించుకొనగలడని తనపై చౌదరికో గట్టినమ్మకముండేది

పంతులుగారి యింటిలో పంతులు, స్వర్ణలత యిరువురే ఉంటూ ఉండేవారు. బహుశ స్వర్ణలత ఆయన ఏకైక పుత్రిక కాబోలు! స్వర్ణలత కప్పుడు పదుమూడేండ్లు ఫిఫ్తుఫారం చదువుతూండేది నవయౌవన ప్రాంగణంలో అడుగు పెట్టడానికింకా ఆమెకు రెండు మూడు సంవత్సరాలు పట్టవచ్చు. అప్పట్లో లతనుగూర్చి తన కన్యమైన మనస్సు ఉండేది గాదు. ప్రోగ్రెస్‌లో—ఆమె క్లాసులో అందరికంటే ఫస్టు రావడం చాలా హుషారుగా ఉండడం . అమాయకంగాఉండే ఆ ముఖంలో ద్యోతకమయ్యే ఆ కళ్ళలోని మిలమిలలు—తొందరపాటువల్ల కలిగే ఆమె కంకణముల ఝణఝణలు చూస్తున్నా—ఆమె పట్ల తనకెంతో అభిమానం ఉట్టిపడేది అమాయకంగా హృదయం విప్పి ఏవేవో కబుర్లు మాట్లాడుతూండేది లత తనతో

శరవేగంతో దొర్లే కాలం ఒకపట్టాన నిలకడగా ఎలావుంటుంది. తాను యస్. యస్. యల్. సి. పూర్తియై కాలేజిలో చేరాడు. పంతులు అప్పుడప్పుడు అగపడి పలహరిస్తూ ఉండేవాడు. తాను కాలేజీలో చదవడంచేత పంతులు గృహానికి చదువుకోసం పోవడమనేది సంభవించలేదు. పిదప తాను బి. ఏ. పూర్తిచేసి బి. యిడి లో చేరాడు.

ట్రెయినింగ్ కాలేజీ వదలిన వెంటనే తాను సెకండరీ విద్య అభ్యసించిన పాఠశాలలోనే లెక్కలు మేష్టారుగా తనకు ఉద్యోగం లభించడం తనకో తృప్తినిచ్చింది. యువక రక్తం పొంగి పొరలే వయస్సది. తన శాయశక్తులా విద్యాబోధన గావించుకొంటూ అటు విద్యార్థిలోకంలోను, యిటు ఉపాధ్యాయ లోకంలోను మంచి కీర్తిగడించుకొన్నాడు. అప్పటికింకా రామయ్యచౌదరిపంతులు ఆ పాఠశాల్లోనే పని చేస్తున్నాడు. కాని అవయవ పటుత్వం సడలింది, కనుచూపు తగ్గింది. కళ్ళజోడు లేందే ఏదీ చదవలేడు. ఇంక రెండు మూడు మాసాల్లో అతడు రిటైరు అవుతాడని ప్రధానోపాధ్యాయుడు అన్న పందర్భాలను పురస్కరించుకొని తన మనస్సులో దీర్ఘాలోచనలను ప్రభవింపజేసిన

**రోజు లనేకం లేక పోలేదు.**

సింఛన్ వగైరాలు అప్పటికిలేని బడిపంతుల ఉద్యోగంనుండి రిటైరు అయిన రామయ్యచౌదరి లత వివాహాది కార్యాలను ముగించడం తన్ను తాను పోషించుకోడం అనే ప్రయత్నాలకైనా సమర్థుడు కావాలడనీ, అతని పి యఫ్ అప్పటికి అతనికుండే బాకీలకు సరిపోతుందని ఆలోచించేవాడు

పంతుళ్ళందరికి రామయ్యచౌదరంటే ఎంత గౌరవం అందులో తనకు అతనిపై ప్రత్యేకాభిమానం ఉండేది రిటైరు లయ్యే రోజు రానేవచ్చింది

ఘనంగా వీడ్కోలు ఇవ్వడానికి దీక్షాకంకణం కట్టుకున్న ఉపాధ్యాయుల్లో తాను ఒకడు వీడ్కోల సభలో ఉపాధ్యాయులు విద్యార్థులు చౌదరి బోధనా పటిమపట్ల విద్యార్థులపై ఆయనకుండే ఆదరాభిమానాలు—అచంచలమైన కార్యదీక్ష—నిస్వార్థ సేవా తత్పరత—గొప్పవని ఉపన్యసించారు

విద్యార్థుల తరఫున—ఉపాధ్యాయుల తరఫున—ఎన్నో బహుమతులు కూడా వచ్చినవి చౌదరికి తాను కొందరి విద్యార్థులతో—చౌదరిగారిని వారి యింటిలో దిగబెట్టి వస్తూన్న సందర్భంలో స్వర్ణలత—పునర్దర్శన మిచ్చింది

లత మునుపటి లతగాదు అమాయకత్వంతో—జంకుగొంకూ లేకుండా మాట్లాడే లతలో యిప్పుడేదో నిండుదనం తొణికిసలాడుతోంది ముగ్ధమోహనవీక్షణాలు యితరులకు కనిపించకుండా భూమాతకేసి చూస్తుంది నిరుద్యోగి అయిన తండ్రితో లత—పాపం—ఎలా గడుపుతుందో? అన్న ఆలోచనలతో కొట్టుమిట్టాడుతూన్న హృదయంతో విద్యార్థులను పంపి తాను పంతులుగారిని అనునయిస్తూ "మేష్టరుగారూ, కొన్ని ట్యూషన్లు ఏర్పాటు చేస్తాను, చెప్పండి ఏదో నిరుద్యోగంతో బాధ పడవలసిన తరుణంలో ఏ కొద్దో వస్తే కొంత సాయంగా ఉంటుంది" లన్నాడు తను

అలాగే నాయనా యిప్పటికే నలుగురు కుర్రాళ్ళు వస్తూన్నారు ఇంకొకనలుగుర్ని చూస్తే నీ మేలు మరచిపోను" అన్నాడు పంతులు "అంత మాట అనకండి మేష్టరుగారూ ఎంత చేసినా మీ ఋణం నేను తీర్చుకోలేను చిన్నతనంలో మీ చలవ లేకుంటే నేనింతవాణ్నయేవాణ్ణికాదు వస్తాను మేష్టారు" అని వెడుతుంటే "అప్పుడప్పుడు వస్తూండు బాబూ" అన్నాడు పంతులు

తాను పంపిన విద్యార్థులతో కలిసి ఎనిమిది మంది లోయర్‌ఫారం విద్యార్థులకు ట్యూషన్ చెప్పడం పంతులు పని సాయంత్రం—ఉదయం గణితము—ఇంగ్లీషు మొదలగు పాఠాలు చెబుతూంటాడు పంతులు వంటపనులు అవి పూర్తయ్యి విరామంగాఉంటే స్వర్ణలతగూడా విద్యార్థులకు పాఠాలు చెబుతూంటుంది. స్కూలు ఫైనలు పూర్తిచేసి సెకండరీగ్రేడు ట్రెయినింగు కూడా పూర్తి చేసింది లత

వివాహమయ్యేవరకు ఉద్యోగానికి పంపడం అంటే పంతులుకేమో పట్టలేదు అందుకని అదివరకు స్థానికసంస్థల్లో పని చేయవలసినదంటూ ఉత్తర్వు వచ్చినా ఖాతరుచేయలేదు పంతులు

వారాని కోమారో, రెండుమార్లో వస్తూ పంతులు యోగ క్షేమాలు విచారించుకోడం విధిగా

**ఆమె వాల్గన్నులు ఎగుపెక్కి కన్నీరుధారలుగా కారుతుంటే పయటతో తుడుచుకుంటూ తనకోసం నిరీక్షిసాగేది. ఒకవేళ తను వస్తే మాత్రం ఆ ముగ్ధ ఏమని తన పెదాలు విప్పి చెబుతుంది. ఇవి రావు ఆలోచనలు. పంతులు చెప్పిన ఆమె కథ...**

ర్ణయించుకొన్నాడు, తను మునుపటిలాగ ఎక్కువ చనువుగా మాట్లాడదు లత కానీ ఆమె కన్నులు కృతజ్ఞతాపూర్వకమైన దృక్కులతో నిండిపోతూండాయి ముసలితనంలో తన తండ్రికి, ఇల్లు గడవడానికి కావలసిన సదుపాయాలు—తనకేమీ సంబంధం లేని మనిషి అయినా అనిర్వ్యాజంగా ఉపకరించేసే తనపట్ల లత కెంతో అభిమానం! ఆ మాటకొస్తే తనలోఉన్న ఇన్ని ఉదార గుణాలకు తోడు తాను లతకు బాల్యమిత్రుడూను ఆ సంగతి ఆమె కాదన్నా ఆమెహృదయం ఒప్పుకోదు ఇంచుకపాటు బద్ధకంతో ఉండినా తాను అధికారం వహించి చదవమని తనను దబాయించేది లత ఏవో కబుర్లాడేవారు పంతులు సమీపంలో లేకుంటే ఆనాడు పంతుల రాక పసిగట్టారు కబుర్లేమౌతాయో చల్లగా మెల్లగా చదువులో పడేవారు తలచుకొంటూంటే బాల్య స్మృతులు ఒకదానివెంబడి ఒకటి మెదడులో దొర్లిపోతూన్నాయి అవకాశం దొరికితే కబుర్లేకాదు, దాగుడుమూతలు మొదలుకొని కేరంబోర్డు వరకు ప్రాధునాతన క్రీడలలో నిమగ్నుల య్యేవారు

చనువుగా 'రావూ' అని పిలిచేది లత అప్పు డావికసించని మొగ్గ ఇప్పుడు వికసించి పరిమళాలను నానాదిశలకు వ్యాపింపజేసి ఆకర్షణపత్రాలలో కన్నులకు విందుగొలిపే ఓనందనోద్యానంలోని పారిజాతం!

పారిజాతాలు ఇలాతలంలో ఎలా ఉంటాయి? అవి దేవేంద్రుని నందనోద్యానవనంలో ఉంటాయట సత్యాధవుడు దాన్ని తన ప్రేయసికి అర్పించాడని ముక్కుతిమ్మన్న ముద్దుముద్దుగానే చెప్పాడట

ఆ దేవలోక! అతిలోక సౌందర్య పుష్పరాజం — ఇలాతలానికి ప్రభవిస్తే ఆసుమాన్ని ఆఘ్రాణించడానికి ఏ మానిసి యిష్టపడడు? తాను లోలోపల లతా అనే పుష్పరాజాన్ని తన స్వంతం చేసుకొంటే ఈ ఆలోచనంతాలూకుజిజ్ఞాసతోసతమతమవుతూ— పంతులు చిన్ననాటి గురుదేవుడు ఆయనతో ఈప్రస్తావన ఎత్తే ధైర్యము తనకులేదు ఆయన ఏమనుకుంటాడో అని దీర్ఘ నిశ్వాసాలు వదలుతూండేవా డతను

పంతులు ఇంటికి వచ్చినప్పుడు పరమానందంతోవుండే తాను, దీర్ఘాలోచనలతో నిండిన హృదయంతో లత తనది కాకుండా పోతుందేమో నన్న ఆలోచనతోఉన్న తన్ను గమనించి లత "ఏమండీ మరీ క్రుంగిపోతూన్నారు. సుస్తీగా ఉందా" అని ఎంతో ఆప్యాయతతో పల్కరించేది లత

'బాగానేఉంది లతా మనస్సులో ఏమో యెడతెగని ఆలోచనలు—చింతలూ" అని తానంటే "ఏమిటి ఆ చింతలు ఆలోచనలు—మరి నాతో చెప్పరానిదైతే పోనీలెండి" అనేది లత "అలాంటిదేమిలేదు — కాని చెప్పడానికేం మరి యిది విషయం కాదేమో!" తాను సంకోచిస్తే "పోనీలెండి" అని నిస్పృహను కనుపరచింది లత లతా హృదయం నిర్లిప్తతతో నిండిపోయింది పంతులు రాకతో తమ సంభాషణకు ఫుల్‌స్టాప్ పడింది "ఏం నాయనా? రామారావూ అంతా కుశలమేనా" అన్న పలుకులకు "కుశలమే పంతులు గారూ" అంటూంటే లత ఏమో ఏదో చింతలతో ఆయాసంగా ఉన్నట్టున్నారు నాన్నా, కారణం చెప్పడం లేదు ఏదో పాపం " అని వంటగదిలోనికి వెళ్ళి తన పనుల్లో లీనమైయుంది లత

"ఏం రామారావు—ఏమిటీ చింతలు వంతలు నాతో చెప్పు నాయనా" అని పంతులంటే "ఏమీ లేదు పంతులూ ఏదో అలవుంటే లతా లలా అనుకొన్నది మరేమీలేదు" అసలు విషయం దాచేస్తూ జవాబు చెప్పాడుతను "రా నాయనా నీతో కొంత మాట్లాడాలి అని చేతి కర్ర తీసుకొని అంగవస్త్రం సరిగా సంతరించుకొని తనతో మెల్లగా సమీపంలోవుండే ఏటిలోనికి వెళ్ళి ఇసుక తిన్నెపై ఆసీనుడయ్యాడు పంతులు. తాను సమీపాన్నే కూర్చున్నాడు సూర్యుడు క్రుంకడాని కింకా రెండు గంటలు పట్టవచ్చు

"నాయనా రామారావు ఒక్క విషయం నీవు నాకు ఆప్తుడవు బిడ్డలాంటివాడవు ఈవృద్ధాప్యంలో నాకెంతో సహాయంగా ఉంటున్నావు ఆప్తులమధ్య రహస్యమంటూ ఏమీ ఉండరాదు రహస్యం అంటూవుంటే అది ఆత్మీయతకు అఘాతంలాంటిది నేను నీకు ఒక వింత కథను చెప్పబోతూన్నాను కథ అంటే అసలు కల్పితంకాదు జీవితం అ ఒడిదుడుకుల్లో యధార్థంగా భాసించిన పతితమాన గాథ అది ఆశ్చర్యంతో, నిశ్చల నిర్నిమేషుడై పంతులుగారి మోము అవలోకిస్తూ "చెప్పండి పంతులు గారు" అన్నాడు తను

దాదాపు పదకొండు సంవత్సరాలకు పూర్వం—అదొక పల్లెటూరులో ఏకోపాధ్యాయుడుగా పని చేస్తూండే రోజులు అప్పటికి నాకు నా అనే వాళ్లెవరు లేరు

అప్పటికే నా భార్య అరవింద అంతరించి ఏణ్ణర్థం గడచింది అదేమి ఖర్మమోగాని, దాదాపు పది సంవత్సరాల తన దాంపత్యజీవితంలో—ఒక బిడ్డనైనా ప్రసాదించలేదు భగవానుడు తుదకు ఎన్నో పుణ్యక్షేత్రాలు అన్నీ సేవించి విసుగెత్తింది ఆ నిరాశతోనే అరవింద మంచంపట్టి నిజంగానే జబ్బు తెచ్చుకొన్నది జీవితయానంలో పడవకు చుక్కాని తెగింది జ్వరము తీవ్రించింది డాక్టరుగారు చేయవలసిందంతా చేశారు తుదకు ఒకనాటి అర్ధరాత్రి నా జీవితాని కిక ఒకటే అమావాస్యగా శాశ్వతంగా కన్ను మూసింది అరవింద! జాయాదుఃఖంతో

కుంగి కృశించిన నేను ఆ ఊళ్లో ఉండడం అనేది పరిపడక క్రొత్తగా ఆ పర్లెటూరు ఏకోపాధ్యాయ పాఠశాలకుమార్పుచేయించుకున్నాను రాత్రుల్లో వయోజనులు దాదాపు యిరవై మంది నావద్ద చదువుకొంటూ ఉండేవారు పగటి పాఠశాలతోపాటు రాత్రి పాఠశాల కూడా జరిపి ఆ గ్రామంలో నాలుగక్షరాలు నలుగురికి నేర్పాలని నా ఆశయం ఆ వయోజనులలో ఓబన్న అనే హరిజనుడు వుండేవాడు నిడుపాటి మనిషి! కొంచెం మెల్లకన్నుగా ఉండడంచేత గుడ్డి ఓబన్న అని ఆ ప్రాంతంవాళ్ళు అంటారు కాని ఆ మాత్రానికి అతనికి గ్రుడ్డి యేమీలేదు అతనికి భార్యా వియోగం కలిగి ఆరు నెలలౌతూంది. అతనికి ఏడు సంవత్సరాల ఆడుబిడ్డ ఒకటి పది సంవత్సరాల ఆడుబిడ్డ మంొకతి ఉండేవారు అతని చిన్న బిడ్డ బాగా ఎర్రగా బొద్దుగా చూడ ముచ్చటేస్తూ ఉండేది ఆ బిడ్డకు ఎర్రబిడ్డ అని పేరెట్టాడు పెద్దబిడ్డకు 'పెద్దబిడ్డ' అని పేరెట్టాడు, ఊరిలోని ఆవులను తోలుకొని మేపుకు రావడం—పెద్ద బిడ్డ పని పెద్ద బిడ్డతోటే ఎర్ర బిడ్డా ఒక్కో రోజు వెళుతూండేది నరసింహులు రెడ్డిగారింట పాలేరుగా ఉంటూ జీవనం గడిపేవాడు ఓబన్న

# స్వర్ణలత

రాత్రుల్లో యథోచితంగా నేర్పే విద్యతో బాటు అస్పృశ్యతానివారణ — జాతీయభావం మున్నగువాటిని గూర్చి, వార్తలనుగూర్చి వారికి తెలిపి వారి బిడ్డలను పగటిపూట బడికి తప్పక పంపవలెనని-అందులో హరిజనులకు కొన్నివసతులు ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పేవాడిని

ఒకనాడు విద్యార్థులతో రెండు మైళ్ళు దూరములోఉన్న గుట్టకు విహారమునకు పోతిమి బాలురు బాలికలు బారులుబారులుగా కొండ ఎక్కి దృశ్యాలు చూస్తున్నారు అక్కడక్కడా ఆవులు మేస్తున్నాయి

పెద్దబిడ్డ పశువులను మేపుతూ పావ్వాకు కట్టెలువక్క — ఎండాకు ఒక రాత్తో నలగొట్టి దవడలో ఉంచుకొంటూ ఎర్రబిడ్డ నోటిలోను కొంచం పెట్టింది బాల బాలికలు వారినిచూచి హేళన చేస్తున్నారు ఎవడో కొంటె బాలుడు "పావ్వాకక్కట్టే" అని యెర్రబిడ్డను వ్యంగ్యంగా సంబోధిస్తున్నాడు. అందరిని మందలించి వాళ్ళను రమ్మని మేము తెచ్చుకొన్న అల్పాహారాల్లో కొంత వారి కిప్పించాము విజ్ఞానం లేనిదానివల్ల చిన్నబిడ్డ అప్పుడే ధూమ్రపత్ర కాష్ఠాన్నాస్వాదించడం జరుగుతూన్నదని మందలించి "ఎర్రబిడ్డా చదువుకోను బడికి వస్తావా?" అని అడిగిన ప్రశ్నకు 'ఊ' అంటూ తలూడించింది "దానివాటలకేం అయ్యగోరూ మా ఓళ్ళు పలకా బలపం తేరు" అన్నది, పెద్దబిడ్డ "అవన్నీ మేమే యిస్తామనుకో అప్పుడు" "ఏమో బాబూ మా అయ్యోణ్ణి అడగండి! అయ్యగోరూ" అనింది పెద్దబిడ్డ

విహారయాత్రనుండి తిరిచి వచ్చిన మరుదినం ఓబన్నను పిలిపించి 'పలకా బలపం నేనే కొనిపెడతాను ఎర్రబిడ్డని బడికి పంపు" అన్నాను

"ఎంత మంచోరు మీరు పంతులూ" అంటూ ఎర్రబిడ్డను తీసుకొని వచ్చేడు


చూడు ఓబన్నా ఎర్రబిడ్డ అనే పేరు యేం బాగా లేదు ఈ బిడ్డ బంగారు తీగలాగా వుంది. కాబట్టి స్వర్ణలత అని పేరుపెడుతూన్నాను ... అలాగే రిజిష్టరులో వ్రాసుకొంటూన్నాను 'ఏమో బాబు అలాంటి పేర్లు మాకు తిరగవు" "పోనీ తిరక్కపోతే లత అనన్నా పిలువు" అన్నాను

పాలేరువెధవకు పాఠాలు చెప్పడమేగాక,

(45-వ పేజీ చూడండి)

ఎప్పుడూ ఇంతే — 88

శంకర్



# స్వర్ణలత

(29-వ పేజీ తరువాయి)

వాని కూతురికి గూడా పాఠాలు చెబుతూ అస్పృశ్యతానివారణను గూర్చి ఉపన్యసిస్తూ సంఘంలో ఘనమైన మార్పు తెస్తున్నాడీ పంతులు పాలేరు వెధవలకు చదువు చెప్పితే సరేసరి! అని హుంకరించాడు నరసింహులురెడ్డి 'నా పొలం దున్నకు' అని నిరసించాడు రెడ్డి ఓబన్నను పొలం పని లేక కూలి నాలితో జీవనం చేస్తూండే ఓబన్నకు టైఫాయిడ్ జ్వరం వచ్చింది దిక్కులేని ఆ హరిజనునకు నేనే మందిప్పించానుగాని జబ్బు నయం కాలేదు. నా సమక్షంలో కళ్ళల్లో నీళ్ళు వదలుతు, అదివరకే నోటిమాట పడిపోవడంచేత ఎఱ్ఱబిడ్డ చేతిని అప్రయత్నంగా అతని చేతిలోనికి తీసుకొని నా చేతిలోపెట్టి ఆశాజనకంగా నా వంక చూచి నమస్కారంచేసే ప్రయత్నంలోనే అతని ప్రాణవాయువులు అనంతవాయువుల్లో లీనమయింది.

ఇంతలో ఈ బస్తీలోని ఉన్నత పాఠశాలలోనికి ప్రమోషన్ కావడము నాతోపాటే స్వర్ణలతను తీసుకొనిరావడం జరిగింది. పెద్దబిడ్డ అవులను మేపుకొంటూంటుంది. ఆ బిడ్డ జీవితం ఎలావుందో మరి జాడలే తెలియవు

ఇది స్వర్ణలత కథ—

"చూడు బాబు—నీకన్నా మాకు ఆప్తులెవ్వరూ లేరు లత జన్మరహస్యం ఈ ఊళ్ళో ఇప్పటికి నీకు తప్ప మరెవ్వరికి తెలియదు నా మటుకు నాకు రెండే కులాలనిపిస్తూంటుంది అవైనా మానవులు కృత్రిమంగా ఏర్పరిచినవిగాక ప్రకృతి సిద్ధంగా యేర్పడ్డ జాతులు—అన్ని ఒకటి పురుష జాతి, రెండు స్త్రీ జాతి. బ్రాహ్మణపుట్టక పుట్టినా నాకీ అభిప్రాయం చిన్ననాటినుండే పంటబట్టింది అందుకే మెరపుతీగలాంటి ఈ స్వర్ణలతను నేను పెంచుకొన్నాను. ఈవిడ వివాహం ఒక విషమసమస్య. ఒకవేళ వివాహం జరిగిన వెనుక జన్మ రహస్యం తెలిస్తే! నన్ను మోసగాడని లోకం దూషిస్తుంది ముందు తెలియ విస్తే వివాహం అయేట్టులేదు. ఎట్లో హేమలతను ఒకింటిదాన్ని చేసే భారం నీది జరాభారంతో కృశించిపోయాను ఎదో నీలాగ బుద్ధిమంతుడు చదువుకొన్నవాడుగా చూడాలి" అన్నాడు పంతులు.

ఒక్క వేడి నిట్టూర్పు వదలి పంతులుగారూ ఇంతకూ జాతిలో ఏమీ లేదనింది మనకు తెలిసినదే స్వర్ణలతకేం—అందంలో—చదువులో ఎందునా లోటులేదు. ఎవ్వడైనా కన్నుల కద్దుకొని చేసుకుంటాడు. ఆ విషయంలో ఆలోచిస్తాను పంతులు" అన్నాడు తను.

రవి పడమటికొండలో గ్రుంకుతూండడం గమనించి పంతులు, తాను గృహోన్ముఖు లయ్యారు.

ఓ పదిహేను సంవత్సరా లుంటాయి ఒక నడితరం స్త్రీ పూలు పట్టుకొని చౌదరి గృహంలో అడుగుబెట్టి చౌదరిగారి యిల్లు యిదేనామ్మా అని అడిగింది. స్వర్ణలత మామిడికాయ తురుముతూ 'ఔనండి' అన్నది.

పంతులు 'ఎవరమ్మా' అంటూ వరండాలోనికి వచ్చాడు. కూతురి పెళ్ళి విషయమై చౌదరి భార్య కూతురికోసం ఎదురుచూస్తూండగా 'ఒకటి రెండు సంవత్సరాల వరకూ మా అమ్మాయికి వివాహం చేయదలచుకోలేదు.' — — —

పులోని మేడ అని, తన కుమారుడు 'రాములు'కు స్వర్ణలతను యిచ్చేపట్ల వివాహం చేసుకుంటామని చెప్పింది.

ఎవరో ముక్కూ మొఖం ఎరుగని ఈవిడ తెచ్చిన పెత్తనం — చౌదరికి నచ్చలేదు "ఆలోచించి వారం రోజులలో చెప్తామని" చెప్పి పంపాడు.

ప్రస్తుతం తాను చౌదరింటికి పోవడం బాగా మానుకొన్నాడు. ఈమధ్యలో వచ్చిన పెత్తనం విషయం తనకు చెప్పాలని ఎంతో ఉత్కంఠట పంతులికి; ఆ సంగతి పిదప తెలిపింది.

లత తన్ను లోలోపలే ప్రేమిస్తోంది. అయినా పంతులతో తానేమని చెబుతుందిగనుక — తాను రాక పోవడం తనకు పెత్తనాలు జరగడం లతకు సుతరామూ ఇష్టంలేదు. వాల్గన్నులు ఎరుపెక్కి కన్నీరు ధారలుధారలుగా కారుతూంటే పయ్యదతో తుడుచుకొంటూ తన కోసం నిరీక్షింప సాగేది ఒకవేళ తనే వస్తే మాత్రం—ఈ ముగ్ధ ఏమని తన పెదాలువిప్పి చెబుతుంది మగరాయుడైన తనతో. అనంతమైన ఆలోచనలతో ఉంటూంది లత.

పంతు లొకనాడు బజారుకు వెళుతూంటే తాను ఎదురుపడి తన యింటికి తీసుకొని వెళ్ళాడు ఇంటిలో అడుగు పెడుతూనే తన చత్వారపు సులోచనాలలోనుండి బాగా పరకాయించి చూచాడు తన ఎదుటనే ఆనాడు తనింటికి పెత్తనానికి వచ్చిన వనిత

'మా అమ్మగారు పంతులూ" అని పంతులకు పరిచయం చేశాడతను మాంచి విందులతో సుష్టుగా భుజించి తాంబూలధారణ చేసుకొంటూ "ఇంతటి త్యాగివని తెలియలేదు రావూ—నీవు నిజం తెలిసి మా స్వర్ణలతనే కట్టుకోడానికి సిద్ధపడ్డావు వేయేండ్లు చల్లగా వర్ధిల్లు బాబూ" అన్నాడు

ఎరుపెక్కిన కన్నులను అందులోనుండి కారే కన్నీటికణాలను పయటతో తుడుచుకొంటూ లత గుమ్మంలోనికి తొంగి చూచింది. పంతులు వస్తూన్నాడు పంతులు 'అమ్మా రావు తల్లే ఆనాడు పెత్తనానికి వచ్చింది '

"మా రాములు" అని ఆమెఅంటే ఎవరో అనుకున్నాము నీ భాగ్యం పండిందమ్మా — రావుతో నీ దాంపత్యం పసిడికి తావి అబ్బినట్లుఅంటూ గది లోనికి వెళ్ళాడట. నిలువు టద్దంముందు నిలబడి తన అందచందాలు తీర్చి దిద్దుకొనే లతకు గుమ్మంలోనుండి తాను లోనికి రావడం అద్దంలో అగుపించింది ఆమె వెంటనే దరహాసంతో తిరిగి తనవైపు తిరిగి చూచి, లజ్జతో అవనతముఖియైనది పిదప తన అర్థాంగిగానే గాక తనతోపాటు తాను పని చేయు పాఠశాలలో ఉపాధ్యాయినిగా నియమింపబడింది లత


*   *   *

బల్లపైన గ్లాసు పెట్టిన శబ్దానికి ఉలిక్కిపడ్డ రామారావు అనంతమైన ఆలోచనలకు స్వస్తి చెప్పాడు ఎట్టఎదటనే అమృతంలాంటి కాఫీ వున్నా ! దా న్నాస్వాదించాల్సిన తలంపు ఒకవైపు వున్నా తన జీవితనిదాఘంలో పారిజాత సుమాల సౌరభాన్ని మోసుకొని పరతెంచు మలయమారుతంలాంటి అమృతమయిని తన స్వర్ణలతను


పండిత
డి గోపాలాచార్యులవారి
బ్రాహ్మామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్)లిమిటెడ్
మదరాసు-17

RATNAM'S N-OIL
అంగసరములు బలహీనతి చెంది, చిన్నదినలో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.
డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904)
సులక పేటబిల్డింగ్స్, ఆజంపూరామా గేట్ వద్ద, హైదాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

హోమ్ సినీప్రొజెక్టర్ 15రు/లకే



అద్భుతమైన గృహవినోద సాధనము, కల్పన, సాహసము, అద్భుతముగల సన్నివేశము లెన్నో యీ ప్రొజక్టరుతో మీ యింటియందే చూడండి. ఇది టార్చితో లేక ఎసి/డిసి ఎలెక్ట్రిసిటితో పనిచేయును. ఉపయోగించదగు ఫిల్ము 35 ఎం.ఎం. బొమ్మలు తెరపై సజీవముగా పలురంగులలో నటించును. మీకు ఆశ్చర్యము కలుగును అనేకులు ఆకర్షింపబడుదుర. ధర రు 15/- 40 అ॥ ఫిలిం 4'×3' సైజు స్క్రీను. దాని పనిచేయించే విధము, ఫిలిములపట్టీ ఉచితం. పోస్టేజి రు 4-50 అదనం. డీలక్స్ స్పెషల్ ప్రొజక్టర్ ధర రు 25/- 60 అ॥ ఫిలిం & 4'×3' సైజు స్క్రీను. దాని పనిచేయించే విధము, ఫిలిములపట ఉచితం. పోస్టేజి రు. 5 అదనం. అందరు కోరుచున్నారు! నేడే ఆర్డరు పంపండి.

HOLLYWOOD CINEMA CORP (Regd)
2194 Kalyanpura, Turkman Gate, (12
DELHI-6



## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయుతేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డువ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైనపంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-18) Jullundur City.





రీటా కేశ సమస్యలను తీర్చును

అతి త్వరలో

కురుల్లను బలపరచుటయే గాక, మనోహరమైన విడుపాటి వల్లని శిరోజములను పెంపొందించును. దీనిలో చేర్చిన ఔషధి సంపద వల్ల కేశములు ఊడిపోకుండగను, చుండ్రు లేకుండగను, నెరవకుండగను రీటా కాపాడగలదు.

రీటాను కొబ్బరినూనెలోగాని, మంచినూనెలో గాని కలిపి నిత్యం వాడండి. తప్పకుండా మీ కేశములు నల్లబడతాయి, దీనిని మీరు వాడి, మీ స్నేహితులకు కూడ సిఫార్సు చేయండి.



రీటా

అందమైన కేశ సంపదకు రీటా

రీటా కంపెనీ, మద్రాసు-1

R-STG


# ప్రేమాయణం

(37-వ పేజీ తరువాయి)

చూడాలనుకోకుండా మిత్రద్వయం వైపు హఠాత్తుగా చూచింది. చూచి వాళ్ళ కిక్కడ పనేమిటాని సందిగ్ధంలో పడింది

పార్వతీశం, ఉషారాణి చూపు లేకమయ్యాయి. ఇద్దరూ ఒక్క ముక్కయినా మాటాడుకోకుండా ఒకళ్ళ కళ్ళు మరొకళ్ళు అప్పు లిచ్చేసుకొన్నారు

వాళ్లిద్దరి 'యిది' అర్థంకాని సుశీల మధ్యన కలగజేసుకొంది.

"వీడు మా అన్నయ్య!" పార్వతీశాన్ని పరిచయం చేసింది

"వీడు భవదీయుడి మిత్రుడు గుర్నాథం" సుశీలమాట అతన్ని యీ లోకంలోకి దించింది.

ఇంతలో సూపర్నెంటుగారిమాట విన్న పార్వతీశం అల్లకల్లోలంలో నిండుగా మునిగిపోయి వూపిరాడక సతమతమైపోయాడు

"మనం కలుసుకొని చాన్నాళ్లయిందిరా సాంబం! అయిదేళ్లక్రితం కాకినాడలో ననుకొంటా మా పెద్దమ్మాయి పెళ్లికి కల్సుకొన్నాం" పార్వతీశం నాన్నని 'ర' కారాంతంతో పిలిచాడు సూపర్నెంటు.

"ఆఁ . ఏవిటో జీవితం డల్‌గా గడుస్తోందిరా రాఘవా." నాన్నకూ, ఈయనకూ ఇంతపాటి స్నేహమున్నదానుకొన్న పార్వతీశం గబగబా గుండె బాదేసుకుని ఎగిరి గంతేయాలనుకున్నాడు కాని—అంతలోనె గుర్నాథం తన గురించి సూపర్నెంటుకు చెప్పిన ప్రతి మాటా గుర్తుకొచ్చేసరికి లబోమని నీళ్ళ నమిలాడు

"వాడేరా మావాడు బియస్సీ ఫైనలియరు చదువుతున్నాడు" నాన్న తనను పరిచయం చేశాడు

"ఝొవిట్ ఇతనా మీవాడు అల్లా చెప్పు. మీవాడు నా కెప్పుడో తెలుసూ. మా యింటి దగ్గరే రూము మా అమ్మాయి క్లాసుమేటూ, బుద్ధివంతుడూను. నాకు నచ్చాడు గూడా. గుడ్.. ఆ అన్నట్టు మీ అమ్మగారెప్పుడు పోయార్రా?" సూపర్నెంటు అడిగాడు

"ఇప్పటిసంగతా పాతికేళ్లనాటి దైపోయింది! ఏఁ—అలా అడిగావ్"

"ఏంలేదు. ఏంలేదు" అంటూ పార్వతీశం వైపు చూడబోయాడు అప్పటికే ఆయన అవతారం చూచి (చేతిలో వాకింగ్ స్టిక్కున్నదని గమనించ ప్రార్థన) గుర్నాధాన్ని ఆయనవైపు తోసి పరుగెత్తాడు, పార్వతీశం.

"వరేయ్ — సర్ది చెప్పి నీ పెళ్లిచేయిస్తా గాని ఫీజు ఏభై ఎనిమిది. 'హల్లో' లవుతుంది. ఆఁ ... ఖాయమేగా" — అంటూ సూపర్నెంటువైపు నడిచాడు గుర్నాథం.

పరుగెత్తుతున్న పార్వతీశాన్ని, సర్ది చెప్పపోతున్న గుర్నాధాన్ని చూస్తూ సూపర్నెంటూ, సూపర్నెంటు గారమ్మాయీ, యిద్దరూ నవ్వుకొన్నారు. సంగతేవిటో తెలియని సాంబశివంగారు తెల్లమొగం వేశారు. ★